5. The Postal Ballot Notice is being sent by e-mail to all the Members, whose name appears on the Register of Members/ List of Beneficial Owners maintained by the Depositories as on cut-off date i.e. Friday, May 15, 2020 and who have registered their e-mail addresses in respect of electronic holdings with the Depositories through the concerned Depository Participants and in respect of physical holdings with the Company's Registrar and Share Transfer Agent i.e. KFin Technologies Private Limited. Each Member's voting rights shall be in proportion to his/ her share of the Paid-Up Equity Share Capital of the Company as on cut-off date.
6. A person who is not a Member as on the cut-off date should treat this Notice for information purposes only.
7. The Board of Directors has appointed Mrs. Savita Jyoti, Partner of M/s. Savita Jyoti Associates, Practicing Company Secretaries (M No: FCS -3738) (CP No: 1796), as Scrutinizer for scrutinizing the E-voting process and in a fair and transparent manner and Scrutinizer's decision on the validity of the E-voting will be final.
8. The Scrutinizer shall prepare Scrutinizer's Report on the total votes cast in favour or against or abstained, if any. The Scrutinizer will submit her report to the Chairman of the Company or any person authorized by him, after completion of scrutiny of votes received through E-voting. The results of the Postal Ballot will be announced by the Chairman or any person authorized by him on or before Friday, June 19, 2020. The results of the Postal Ballot will be posted on the Company's website www.heritagefoods.in and on KFINTECH's E-voting website https://evoting.karvy.com and will also be communicated to the Stock Exchanges where the Company's shares are listed. The Company will also display the results of the Postal Ballot at its Registered Office.
9. All the documents referred to in this Notice and the Statement pursuant to Section 102 of the Companies Act, 2013, will be posted on the Company's website www.heritagefoods.in to facilitate online inspection of relevant documents until last date of E-voting of this Postal Ballot i.e. Wednesday, June 17, 2020.
10. As required by Rule 20 and Rule 22 of the Companies (Management and Administration) Rules, 2014 read with the MCA Circulars and the Listing Regulations, the details pertaining to this Postal Ballot will be published in one English national daily newspaper circulating throughout India (in English language) and one Telugu daily newspaper circulating in Hyderabad (in vernacular language, i.e. Telugu).
11. In compliance with the provisions of Section 108, 110 and other applicable provisions, if any, of the Companies Act, 2013 read with rules made thereunder, Regulation 44 of SEBI Listing Regulations, SS-2 (Secretarial Standard on General Meeting) and the provisions of the Ministry of Corporate Affairs Circulars, and any amendments thereto, the Company is providing facility for voting by E-voting to all the Members of the Company to enable them to cast their votes electronically on the items mentioned in the Notice. For this purpose, the Company has engaged the services of its RTA viz. KFin Technologies Private Limited (CIN: U72400TG2017PTC117649), Selenium Tower B, Plot 31 & 32, Financial District Nanakramguda, Serilingampally Mandal, Hyderabad – 500032, Telangana, India and have made necessary arrangements with RTA to facilitate E-voting. In terms of the General Circular No.14/2020 dated April 08, 2020 read with General Circular No.17/2020 dated April 13, 2020 issued by the Ministry of Corporate Affairs, Government of India (the 'MCA Circulars'), voting can be done only by E-voting. The Members are advised to use the E-voting procedure by themselves and not through any other person/proxies. The detailed procedure with respect to E-voting is as follows.
12. **Voting through electronic means:**

The instructions and other information relating to E-voting are as under:

**A. In case a Member receiving an e-mail from KFINTECH [for Members whose e-mail IDs are registered with the Company/ Depository Participant(s)]:**

i. Launch internet browser by typing the URL: https://evoting.karvy.com

ii. Enter the login credentials, i.e. user-id & password, mentioned in the email forwarded through the electronic notice :

| | |
|---|---|
| User ID | For Member(s) / beneficial owner(s) holding shares in demat form:-<br>a. For NSDL:- 8 characters DP ID followed by 8 digits Client ID<br>b. For CDSL:- 16 digits Beneficiary ID<br>c. For Member(s) holding shares in physical form:- Event number (i.e. 5264)+folio number |
| Password | Your Unique password is printed on the Postal Ballot / Electronic notice forwarded through email. |
| Captcha | Enter the Verification code i.e., please enter the alphabets and numbers in the exact way as they are displayed for security reasons |

iii. After entering these details appropriately, click on "LOGIN".

iv. You will now reach password change menu wherein you are required to mandatorily change your password. The new password shall comprise of minimum 8 characters with at least one upper case (A-Z), one lower case (a-z), one numeric value (0-9) and a special character (@,#,$,etc.). The system will prompt you to change your password and update your contact details like mobile number, e-mail id, etc. on first login. You may also enter a secret question and answer of your choice to retrieve your password in case you forget it. It is strongly recommended that you do not share your password with any other person and that you take utmost care to keep your password confidential.

v. You need to login again with the new credentials.

vi. On successful login, the system will prompt you to select the "EVENT". Please select EVENT of 'Heritage Food Limited'.

vii. On the voting page, enter the number of shares (which represents the number of votes) as on the cut-off date under "FOR/ AGAINST" or alternatively, you may partially enter any number in "FOR" and partially in "AGAINST" but the total number in "FOR/ AGAINST" taken together should not exceed your total shareholding. If the member does not indicate either "FOR" or "AGAINST" it will be treated as "ABSTAIN" and the shares held will not be counted under either head.

viii. Members holding multiple folios/demat accounts shall choose the voting process separately for each folios/ demat accounts.

ix. You may then cast your vote by selecting an appropriate option and click on "Submit".

x. A confirmation box will be displayed. Click "OK" to confirm, else "CANCEL" to modify. Once you confirm, you will not be allowed to modify or change the votes cast.

xi. Corporate/ Institutional Members (i.e. other than Individuals, HUF, NRI, etc.) are also required to send scanned certified true copy (PDF Format) of the Board Resolution/ Authority Letter, etc. together with attested specimen signature(s) of the duly authorized representative(s), to the Scrutinizer at e-mail id: savitajyotiassociates05@gmail.com with a copy marked to hfl@heritagefoods.in. The file scanned image/pdf file should be in the naming format "Corporate Name". The documents should reach the Scrutinizer on or before Wednesday, June 17, 2020 by 05:00 p.m. (IST).

**B. In case of Members of the Company have not registered their e-mail address:**

On account of threat posed by COVID-19 and in terms of the MCA Circulars, the Company will send Postal Ballot Notice in electronic form only and hard copy of Postal Ballot Notice along with Postal Ballot Forms and pre-paid business envelope will not be send to the Members for this Postal Ballot. Accordingly, the communication of the assent or dissent of the Members would take place through the E-voting system only. Therefore, those Members who have not yet registered their e-mail address are requested to get their e-mail addresses registered by following the procedure given below:

1. In light of the MCA Circulars, Members who have not registered their e-mail address and in consequence could not receive the E-voting notice may temporarily get their e-mail registered with the Company's Registrar and Share Transfer Agent, KFin Technologies Private Limited, by following the registration process as mentioned below:

**Electronic folios:**

(a) Visit the link https://karisma.kfintech.com/emailreg
(b) Select the company name i.e. Heritage Foods Limited.
(c) Member to enter DPID-CLID / Folio No. and PAN.
(d) Member to enter the e-mail id and Mobile No.
(e) System check the authenticity of the client id and PAN and send the different OTPs to Mobile and e-mail to Validate.
(f) Member to enter the OTPs received by SMS and e-mail to complete the validation process. (OTPs will be valid for 5 min. Only).
(g) System confirms the e-mail id for the limited purpose of serviced postal ballot notice.
(h) System will send the notice & procedure for E-voting to the e-mail given by Member.

**Physical folios:**

(a) Visit the link https://karisma.kfintech.com/emailreg
(b) Select company name i.e. Heritage Foods Limited.
(c) Member to enter physical Folio No and PAN.
(d) If PAN is not available in the records, Member to enter one of the Certificate No.
(e) Member to enter the e-mail id and Mobile No.
(f) System check the authenticity of the Folio No. and PAN/ Certificate No. and send the different OTPs to Mobile and e-mail to Validate.
(g) Member to enter the OTPs received by SMS and e-mail to complete the validation process. (OTPs will be valid for 5 min. Only).
(h) If PAN is not available in the records, system will prompt to upload the duly signed scan copy of the PAN.
(i) System confirm the registration of e-mail id.
(j) System will send the notice & procedure for E-voting to the e-mail given by Member.

Post successful registration of the e-mail, the Member would get soft copy of the notice and the procedure for E-voting along with the User ID and the Password to enable E-voting for this Postal Ballot. In case of any queries, Member may write to einward.ris@kfintech.com.

2. It is clarified that for permanent registration of e-mail address, the Members are however requested to register their e-mail address, in respect of electronic holdings with the Depository through the concerned Depository Participants and in respect of physical holdings with the Company's Registrar and Share Transfer Agent, KFin Technologies Private Limited, Selenium Tower B, Plot 31 & 32, Financial District Nanakramguda, Serilingampally Mandal, Hyderabad – 500032, Telangana, India by following due procedure.
3. Those Members who have already registered their e-mail address are requested to keep their e-mail addresses validated with their Depository Participants/ the Company's Registrar and Share Transfer Agent, KFin Technologies Private Limited to enable servicing of notices/ documents/ Annual Reports electronically to their e-mail address.

In case of any query/ grievance pertaining to E-voting, please visit Help & FAQ's section of https://evoting.karvy.com or contact Ms. C Shobha Anand, Deputy General Manager at KFin Technologies Private Limited [Unit: Heritage Foods Limited], Selenium Tower B, Plot 31 & 32, Financial District Nanakramguda, Serilingampally Mandal, Hyderabad – 500032, Telangana, India, e-mail: einward.ris@kfintech.com, Contact No.: +91 40 67162222, Fax: +91 40 23001153 and Toll Free No.: 1800 345 4001.

By Order of the Board of Directors of
**HERITAGE FOODS LIMITED**
Sd/-
**UMAKANTA BARIK**
Company Secretary & Compliance Officer
M No: FCS 6317

Place : Hyderabad
Date : May 14, 2020

**ANNEXURE TO NOTICE**

**EXPLANATORY STATEMENT PURSUANT TO SECTIONS 102(1) AND 110 OF THE COMPANIES ACT, 2013**

**Item No. 1**

In terms of the provisions of Section 185 of the Companies Act, 2013 and amendment made thereof, a company may advance any loan including any loan represented by a book debt, or give any guarantee or provide any security in connection with any loan taken by any person (as defined in Section 185 of the Companies Act, 2013), in whom any of the Director of the Company is interested subject to the condition that approval of the Members of the Company is obtained by way of Special Resolution.

Heritage Novandie Foods Private Limited (HNFPL/JV Company) (CIN:U74999TG2017PTC120860) Reg. Office at #6-3541/C, Panjagutta, Hyderabad-500 082, Telangana, India, is a 50:50 shareholding Joint Venture Company between Heritage Foods Limited (HFL), Hyderabad, India and NOVANIDE, Maromme, France with an object to manufacture and market various types of Yoghurt and other dairy products in India. Both the Companies (HFL & NOVINDIE) was entered a shareholding agreement based on which each Company has nominated two directors on the Board HNFPL to carry out the business of the Company. HNFPL is in the process of building its manufacturing facility at Survey No 13/2, Durves Village, Palghar District, Near Manor, Maharashtra and to meet the capital expenditure and working capital requirement, HNFPL will approach to the banks / financial institutions for the funding. While banks / financial institutions sanctioning the term loan/working capital requirement may ask for guarantee/ security from the Company (either HFL or NOVANDIE or from both). As the two Directors of the Company were nominated in the Board of HNFPL as per the shareholders agreement, the provisions of Section 185 of the Companies Act, 2013 may applicable.

Your Board of Directors seek consent of the members by way of a Special Resolution pursuant to Section 185 of the Companies Act, 2013 (as amended by the Companies (Amendment) Act, 2017) for giving guarantee(s), and/or providing security(ies) in connection with any loan taken/ to be taken by HNFPL of an aggregate amount not exceeding Rs.30,00,00,000/- (Rupees Thirty Crores only) outstanding at any point of time.

The aforesaid amount upto Rs.30,00,00,000/- (Rupees Thirty Crores only) for the time being in force shall be utilized by HNFPL for its Capital expenditure for building of manufacturing facility / working capital requirements including purchase of fixed assets, as may be required, from time to time for expansion of its business activities and the matters connected and incidental thereto ("Principal Business Activities"), for which the Company shall give guarantee or provide security in connection with the loan taken or to be taken from the bank / financial institutions by the JV Company.

The Board of Directors recommends the resolution as set out in item no. 1 for approval of the members of the Company by way of a Special Resolution.

Except Mr. N Srivishnu Raju (DIN:00025063) and Mrs. N Brahmani (DIN: 02338940) being Directors on the Board of the Company and HNFPL, none of the Directors, Key Managerial Personnel of the Company and their relatives are deemed to be concerned or interested financially or otherwise in the said resolution set out at Item No.1 of the Notice.

**Item No. 2**

The Company may have to render support for the business requirements of its subsidiary(ies) or associate(s) or joint venture(s) or any person(s) in whom any of the director of the company deemed to be interested (collectively referred to as 'Entities'), from time to time. However, owing to certain restrictive provisions contained in the Section 185 of the Companies Act, 2013, the Company may not extend financial assistance by way of loan, guarantee or security to any Entities. In the light of amendments notified effective May 7, 2018, inter-alia replacing the provisions Section 185 of Companies Act, 2013, the Company with the approval of members by way of Special Resolution, would be in a position to provide financial assistance by way of loan to other Entities or give guarantee or provide security in respect of loans taken by such Entities, for their principal business activities.

Since some of the above contemplated transactions are not fixed for any particular term, it is not possible for the Company to ascribe an explicit monetary value to such transactions. The members may note that Board of Directors would carefully evaluate proposals and provide such loan, guarantee or security proposals through deployment of funds out of internal resources / accruals and / or any other appropriate sources, from time to time, only for principal business activities of the entities.

Hence, in order to enable the company for giving loan(s) and/or giving of guarantee(s), and/or providing of security(ies) in connection with any Loan taken/ to be taken by Entities in which Directors are interested directly or indirectly under Section 185 of the Companies Act, 2013 requires approval of members by a Special Resolution.

The Board of Directors seek the consent of the members by way of a Special Resolution pursuant to Section 185 of the Companies Act, 2013 (as amended by the Companies (Amendment) Act, 2017) for giving loan(s) and/or giving of guarantee(s), and/or providing of security(ies) in connection with any Loan taken/to be taken by Entities covered under Section 185 up to a sum not exceeding Rs.50,00,00,000/- (Rupees Fifty Crores Only) outstanding at any point of time other than the any amount specifically approved by Board/ Members of the Company for any Entities.

In view of the aforesaid, the Board of Directors recommends the resolution as set out in item no. 2 for approval of the members of the Company by way of a Special Resolution.

None of the Directors or Key Managerial Personnel of the Company and their relatives is concerned or interested, financially or otherwise, in the Special Resolution set out at Item No. 2 except to the extent of their directorship and shareholding in the respective Entities, if any.

By Order of the Board of Directors of
**HERITAGE FOODS LIMITED**
Sd/-
**UMAKANTA BARIK**
Company Secretary & Compliance Officer
M No: FCS 6317

Place : Hyderabad
Date : May 14, 2020




## కరోనాతో బ్యాంకు మేనేజర్ మృతి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** భాగ్యనగరవాసులను కరోనా వైరస్ బెంబేలెత్తిస్తోంది. తెలంగాణలో బయటపడుతున్న వైరస్ పాజిటివ్ కేసుల్లో ఎక్కువ శాతం నగరంలోనే నమోదుకావడం నగరవాసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఒక్కో ఇంట్లో పదుల సంఖ్యలో ప్రజలు వైరస్‌బారిన పడుతున్నారు. తాజాగా కోఠిలోని ఓ బ్యాంక్ మేనేజర్ కరోనాతో ప్రాణాలు కోల్పోయారు . దీంతో బ్యాంకు ఉద్యోగులతోపాటు పనుల నిమిత్తం ఆ బ్యాంకుకు వచ్చిన కస్టమర్లు ఆందోళన చెందుతున్నారు. కొద్ది రోజులుగా బ్యాంకు మేనేజర్‌ను ఎవరెవరు కలిశారనే వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
ఎన్‌ఐటి నెం. 04/ఇఇ/(ఆర్& బి)/సిబిడి/డిబి/హెచ్‌డి/ఇ-ప్రొక్యూర్/20-21/18 తేది: 16-05-2020
పని పేరు: రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్ వద్ద మినిస్టర్ రెసిడెన్సెస్ కాలనీ ఆవరణలో మినిస్టర్ క్వార్టర్ నెం. 6 లో సివిల్ మరియు సానిటరీ పనులు (టర్న్‌కీ ప్రాతిపదికన). ఇసివి రూ.లలో : రూ.43.010. డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 16-05-2020 మ॥1.30గం.ల నుండి. డౌన్‌లోడ్ ముగింపు తేది: 20-05-2020న మ॥1.30గం.ల వరకు. బిడ్ తెరచు తేది: 20-05-2020న మ॥2.00గం.లకు. ఇ-మెయిల్ ee_rnb_cbdhyd@yahoo.co.in. ఫోన్ నెం. 040-23391806. తదుపరి వివరాల కొరకు https://www.eprocurement.gov.in ను దర్శించండి
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్(ఆర్&బి), సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
Ro No.2814/CL/Advt/1/2020-21, Dt. 18.05.2020

# కరోనాను కాసుకునేందుకు సిద్ధం

# 17వేల పడకలు రెడీ



- లాక్‌డౌన్ సమయంలో వైద్యసదుపాయాలు పెంచాం
- కంటైన్‌మెంట్ జోన్లలో 1452 కుటుంబాలు
- వారికి ఏం కావాలన్నా డోర్ డెలివరీనే
- చీమ, దోమ కూడా దూరడానికి వీల్లేదు
- పరిశ్రమలు వందశాతం నడపొచ్చు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** లాక్‌డౌన్ సమయంలో కరోనాను అదుపు చేస్తూనే రాష్ట్రంలో వైద్య సదుపాయాలను విస్తృతంగా పెంచుకున్నామని, అదనంగా 17వేల పడకలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో 1452 కుటుంబాలు మాత్రమే కంటైన్‌మెంట్ జోన్లలో ఉన్నాయని, వారికి కావలసిన అన్ని సరుకులు, ఔషధాలు డోర్ డెలివరీ చేస్తామన్నారు. ఆ ప్రాంతాల్లో ఎలాంటి కార్యకలాపాలకు అనుమతి లేదని పోలీసుల పహారా కొనసాగుతుందని వివరించారు. ఆ ప్రాంతాలకు చీమ,దోమకూడా దూరడానికి వీల్లేదని చెప్పారు. కేబినెట్ భేటీ అనంతరం ఆయన మంత్రులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ అన్ని విధాలా పరిశీలించిన తరువాతే ఈ నిర్ణయం తీసుకున్నామని, ఇంతకంటే గత్యంతరం లేదని ప్రజలు సహకరించాలని కోరారు. ఇప్పటివరకు సహకరించినందుకు చేతులెత్తి దండాలు పెడుతున్నట్లు ప్రకటించారు. కరోనాకు ఇప్పట్లో మందులు, వ్యాక్సిన్లు వచ్చే దానిపై ప్రపంచ వ్యాప్తంగా స్పష్టత లేదని, అనిశ్చితి నెలకొందన్నారు. అలాగని బతుకు ప్రయాణాన్ని ఎంతో కాలం ఆపుకోలేమంటూ కొన్ని సడలింపులను ప్రకటించారు. లాక్‌డౌన్‌ను ఈ నెల 31కి పొడిగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. కర్ఫ్యూ కొనసాగుతుందని, జాగ్రత్తలు తీసుకుంటూ,నిబంధనలు పాటిస్తూ, కరోనాతో సహజీవనం సాగించాల్సిందేనని మరోసారి స్పష్టం చేశారు. వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ సానిటైజర్లను వాడాలన్నారు. ఎంతోమంది బతుకుదెరువుతో ముడిపడి వున్న పరిశ్రమలపై కూడా సీఎం కేసీఆర్ స్పష్టత ఇచ్చారు. జాగ్రత్తలు పాటిస్తూ వందశాతం నడుపుకోవచ్చిని భరోసా ఇచ్చారు.

## హరితహారానికి 3.59 కోట్ల మొక్కలు సిద్ధం



**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** జూన్ నెల నుంచి ప్రారంభించనున్న ఆరవ విడత తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా 3.59 కోట్ల మొక్కలను నాటేందుకు సిద్ధంగా ఉంచినట్లు అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ యంత్రాంగం పూర్తి స్థాయిలో సమాయత్తం కావాలని ఆయన ఆదేశించారు. సోమవారం అరణ్య భవన్‌లో ఆరవ విడత హరితహారం కార్యక్రమంపై అటవీశాఖ ఉన్నతాధి కారు లతో మంత్రి అల్లోల సమీక్షించారు. గతంలో నాటిన మొక్కలు, వాటి సంరక్షణ, వేసవి కాలంలో మొక్కలను కాపాడు కోవడానికి తీసుకుంటున్న జాగ్రత్తలు, గ్రీన్ ఫ్రైడే కార్యక్రమం, వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి సౌకర్యాలపై మంత్రి ఆరా తీశారు.

## కేంద్ర ఉద్దీపనతో గిరిజనులకు ఎలాంటి ప్రయోజనం లేదు



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** కరోనా కట్టడికి సీఎం కేసీఆర్ నాయకత్వంలో పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. లాక్‌డౌన్‌ను ప్రకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆమె తెలిపారు. కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అర్జున్ ముండా సోమ వారం రాష్ట్ర మంత్రి సత్యవతికి ఫోన్ చేసి మాట్లాడారు. తెలంగాణలో కరోనా నివారణకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. గిరిజన ప్రాంతాల్లో కరోనా వైరస్ తాకిడి లేదని, అదే సమయంలో లాక్‌డౌన్ సందర్భంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె వివరించారు. ఈ సందర్భంగా కేంద్రం ప్రకటించిన ఉద్దీపన ప్యాకేజీపై రాష్ట్రంలో స్పందన ఎలా ఉందని కేంద్ర మంత్రి అడిగిన ప్రశ్నకు మంత్రి సత్యవతి స్పందించారు.

## అసెంబ్లీ, మండలి ప్రొరోగ్

రాష్ట్ర అసెంబ్లీ, శాసన మండలిని ప్రొరోగ్ చేస్తూ శాసన సభా కార్యదర్శి వి. నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. గవర్నర్ ఆమోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మార్చిలో 6 వ తేదీ నుంచి 18 వరకు తెలంగాణ శాసన సభా బడ్జెట్ సమావేశాలు జరిగిన విషయం తెలిసిందే.

## ముగిసిన సర్విలెన్స్.. 25న తేలనున్న భవితవ్యం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ** : క్షేత్రస్థాయిలో కరోనా వ్యాప్తి, దాని ప్రభావంతో ప్రజల్లో ఏర్పడిన నిరోధక శక్తిని అంచనా వేసేందుకు తలపెట్టిన తొలివిడత సీరం సర్విలెన్స్ ముగిసింది. ఫలితాలు ఈనెల 25న వెల్లడించేందుకు ఐసిఎంఆర్ నిర్ణయిం చింది. కాగా తొలి విడతగా రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో మూడు రోజుల పాటు నిర్దేశిత ప్రాంతాల్లో ఐసిఎంఆర్ బృందాలు రక్త నమూనాలను సేకరిం చా యి. క్షేత్రస్థాయి లో పరిస్థితిని ఖచ్చితంగా అంచనా వేసేందుకు రాష్ట్రాలతో కలిసి కేంద్రం ఈ పరీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. 4వ విడత లాక్ డౌన్ ను ఎలా నిర్వహిం చాలనే అంశంపై ఫీడ్ బ్యాక్ కోసం సీరం సర్విలెన్స్‌ను కేంద్రం యుద్ధప్రాతిపదికన పూర్తి చేసింది. దేశ వ్యాప్తంగా జరిగిన సీరం సర్విలెన్స్ రాష్ట్రంలో శుక్రవారం ప్రారంభమై సోమవారం ముగిసింది. యుద్ధ ప్రాతిపదికన జరి గిన ఈ పరీక్షల రిజల్ట్ ఈ నెల 25న అందనుంది. ఐసిఎంఆర్ ఈ పరీక్షలను రాష్ట్రంలో దాని అనుబంధ సంస్థ ఎన్ఐఎన్ తో కలిసి చేపట్టింది. ఆ సంస్థ డైరెక్టర్ హేమలత ఆధ్వర్యంలో పబ్లిక్ హెల్త్ విభాగం సైంటిస్టు డా.లక్ష్మయ్య నోడల్ అధికారి గా వ్యవహరించారు.

**మలి విడత నగరాల్లో..**

మలి విడతగా నగరాల్లో ఈ సర్విలెన్స్ చేపట్టేందుకు నేడు ముహూర్తం ఖరారు కానుంది. ఏ తేదీ నుంచి చేపట్టాలి.ఎప్పటి వరకు జరపాలి.ఎన్ని ప్రాంతాలు, ఎంతమందిని ఎంచుకోవాలనేదానిపై ఐసిఎంఆర్ నేడు ఓ ఉత్తర్వు జారీచేయనుంది. గ్రేటర్ తో సహా 10 నగరాలు సీరం సర్విలెన్స్ జాబితాలో ఉన్నాయి.

## దేశసంపదను కార్పొరేట్‌కు తెగనమ్మడం దుర్మార్గం



కోవిడ్ -19 లాక్‌డౌన్ వ ১ం స ం గ ం లో భారతదేశ సంపదను కార్పోరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం తెగనమ్మడం దుర్మార్గ చర్య అని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ మండిపడింది. ప్రధానమంత్రి రూ.20 లక్షల కోట్ల ప్యాకేజీ అని ఊరించి, చివరకు రూ.3 లక్షల కోట్లే ప్రజలకు ప్రత్యక్షంగా లబ్ది చేకూరేలా వంచించారని సిపిఐ విమర్శించింది. డొల్ల ఆర్థిక ప్యాకేజీ, వలస కార్మికుల పట్ల నిర్లక్ష్యానికి వ్యతి రేకంగా సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం నాడు రాష్ట్ర వ్యాప్తం గా చేపట్టే నిరసనలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను సిపిఐ పిలుపు నిచ్చింది. ఈ మేరకు సోమవారం మగ్దూం భవన్‌లో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ, రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సయ్యద్ అజీజ్ మీడియాతో మాట్లాడారు.. లాక్‌డౌన్ పేరుతో ప్రజలందరిని కేంద్ర ప్రభుత్వం ఇంట్లో ఉంచి ఖజానాను కార్పొరేట్ సంస్థలకు అప్పజెబుతోందని నారాయణ విమ ర్శించారు.

## ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా..?



**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** రాష్ట్రంలో వివాదాలు తలెత్తే సమయంలో తానేదో చేస్తున్నట్లుగా సీఎం కేసీఆర్ సుదీర్ఘ సమీక్షలు, కేబినెట్ సమా వేశాలతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య విమర్శించారు. 6 ఏళ్ల పాలనలో చేప్పిన ప్రాజెక్టు లపైన చర్చ లేదని, ఇప్పటి వరకు కొత్త ప్రాజెక్టును ప్రారంభించింది లేదని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులపై మాతో ప్రభుత్వం చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే గోదావరి, కృష్ణా నదులపైన మధ్యతరహా, చిన్నతరహా ప్రాజెక్టులు మొదలు పెట్టామని ఆయన వివరించారు. హైదరాబాద్ ప్రజల దాహర్తిని తీర్చేందుకు ఎల్లంపల్లి ప్రాజెక్టు చేపట్టా మని చెప్పారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును తామే ప్రారంభిస్తే .. సీఎం కేసీఆర్ ఆ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని ఆయన దుయ్య బట్టారు. శ్రీరాం సాగర్ నుంచి ఎల్ఎండీకి కాంగ్రెస్ హయాంలోనే నీళ్లను పంపిం చిందని, కానీ ఇప్పుడు కేసీఆర్ ఇప్పుడు తానే పంపించినట్లుగా చెబు కుంటున్నారని విమర్శించారు. దేవాదుల ప్రాజెక్టులో కొత్తగా కేసీఆర్ ప్రభుత్వం తట్టెడు మట్టి కూడ తీయలేదన్నారు. నవంబర్ నుంచి మే వరకు ఎన్ని నీళ్లు ఎత్తిపోశారో చెప్పాలన్నారు.

**యురేనియం తవ్వకాలపై కేసీఆర్ స్పష్టత ఇవ్వాలి**

నల్లమల అటవీ ప్రాంతంలోని యురేనియం తవ్వకాలపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని పీసీసీ మాజీ అధ్యక్షుడు వి. హనుమంతరావు డిమాండ్ చేశారు. కరోనా కంటే యురేనియం డేంజర్ అని అన్నారు. కృష్ణా నదీ ప్రాంతం కలుషితమవుతోందన్నారు. ఇద్దరు సీఎంల మధ్య రహస్య ఒప్పందం కుదిరిందని ఆయన ఆరోపించారు. యురేనియం తవ్వకాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టత ఇవ్వాలని వి.హెచ్. డిమాండ్ చేశారు.

## కానరాని స్వచ్ఛభారత్ మిషన్

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** కోవిడ్-19 వైరస్ విజృంభించిన తర్వాత దేశంలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ఎంతో ప్రాధాన్యం పెరిగింది. కరోనా వైరస్ వ్యాప్తికంటే ముందు స్వచ్ఛభారత్ పేరుతో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అంటూ కేంద్ర ప్రభుత్వం ఊదరగొట్టింది. అయితే కరోనా వైరస్ దేశవ్యాప్తంగా విలయతాండవం చేస్తున్నా ఈ రెండు నెలలుగా స్వచ్ఛభారత్ కార్యక్రమం అటకెక్కించింది. స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏకంగా స్వచ్ఛభారత్ మిషన్‌నే ఏర్పాటు చేసింది. కోవిడ్-19 విజృంభిస్తున్న వేళ ఈ మిషన్ కేవలం ఆదేశాలు ఇవ్వడం వరకే పరిమితమయిందని, నిధులు మాత్రం విడుదల చేయడం లేదని రాష్ట్ర పురపాలకశాఖ అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. మార్చి-2021 వరకు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని పొడిగించారు. ప్రతి ఏటా రూ.100కోట్లను రాష్ట్రా లకు స్వచ్ఛభారత్ నిధుల కింద కేటాయించారు. అయితే కేటాయించిన నిధుల్లో... తెలంగాణకు గత అయిదేళ్లలో కేవలం రూ.175కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. ఇంకా రూ.350కోట్ల నిధులు రావాల్సి ఉంది.

## రిటైర్డ్ ఇంజనీర్ల కాంట్రాక్టు కాలం పొడిగింపు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** రిటైర్డ్ ఇంజనీర్ల కాంట్రాక్టు పదవీ కాలాన్ని పొడిగిస్తూ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్ సోమవారంఆదేశాలు జారీ చేశారు. గతంలో నీటి పారుదల శాఖలో పని ఒత్తిడి దృష్ట్యా 87మంది రిటైర్డ్ ఇంజనీర్లను కాంట్రాక్టు పద్ధతిన తీసుకోగా, వారి పదవీ కాలం ముగిసింది. ఇందులో 69మంది కి మార్చి 2021 వరకు పొడగించారు.

## జర్నలిస్టులు అప్రమత్తం



విధి నిర్వహణ సమయంలో కరోనా వైరస్ సోకకుండా జర్నలిస్టులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శి అరవింద్ కుమార్ అన్నారు. సమాచార సేకరణలో ముందు వరుసలో ఉండే జర్నలిస్టులకు రక్షణ తప్పనిసరి అని అన్నారు. కోవిడ్-19 విజృంభిస్తున్న తరుణంలో జర్నలిస్టులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమాచార, పౌరసంబంధాల శాఖ కార్యాలయంలో సోమవారం జర్నలిస్టులకు ఆయన కరోనా రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సమాచార సేకరణలోనే కాదు... ప్రజలు కరోనా బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకు నేలాప్రజల్లో జర్నలిస్టులు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు.

## జులై 12న ఓపెన్ వర్సిటీ ప్రవేశ పరీక్ష

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** డా.బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ (బీఆర్ఏఓయూ) ప్రవేశ అర్హత పరీక్షను జులై12న నిర్వహించనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 19నే ఈ ప్రవేశపరీక్షజరగాల్సి ఉంది. ఆ సమయంలో రాష్ట్రంలో లాక్‌డౌన్ అమలవుతుండడంతో జులై 12న నిర్వహించాలని నిర్ణయించారు. ప్రవేశ పరీక్ష దరఖాస్తును ఆన్‌లైన్‌లో జూన్ 25దాకా చేసుకునే అవకాశం ఉంది. ప్రవేశ పరీక్షను జులై 12న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30ని.ల వరకు నిర్వహిస్తారు. అదే విధంగా... అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా పడ్డాయి. మార్చి 28 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగాల్సి ఉన్న యూజీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు జూన్ 22 నుంచి 28వరకు జరగనున్నాయి. మరిన్ని వివరాలకు www.braouonline.in లేదా 040- 23680241 నంబరకు సంప్రదించాలని అధికారులు సూచించారు.

## ఉప్పల ఫౌండేషన్ సేవలను అభినందించిన మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** లాక్‌డౌన్ వేళ రాష్ట్ర వ్యాప్తంగా ఉప్పల్ ఫౌండేషన్ చేపట్టిన సేవా కార్యక్రమాలను మంత్రి కేటీఆర్ అభినందించారు. సోమవారం మంత్రి కేటీఆర్‌ను ఐవీఎఫ్ చైర్మన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉప్పల శ్రీనివాస గుప్త ఆయన కుమారులు సాయితేజా, సాయి కిరణ్‌లు కలిశారు. ఈ సందర్భంగా గత 56 రోజులుగా ఉప్పల ఫౌండేషన్ తరపున చేస్తున్న సేవా కార్యక్రమాలను మంత్రి కేటీఆర్‌కు శ్రీనివాస్ గుప్త వివరించారు. వెల్‌డౌన్ శ్రీనన్న అంటూ మంత్రి ప్రశంసించారు. అలాగే ఉప్పల్ కరోనా కిట్స్‌ను మంత్రి కేటీఆర్ పరిశీలించారు. సోమవారం నాడు ఉప్పల్ ఫౌండేషన్ తరపున కళాకారులకు నిత్యావసర సరుకులు, బత్తాయి పండ్లు, రెండు వేల మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. ప్రతి రోజు రాష్ట్రంలోని 33 జిల్లాలో ఉప్పల్ ఫౌండేషన్ నిర్వహించే అన్నదానం కార్యక్రమంలో ఐవీఎఫ్ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొంటున్నారు.

Heritage
HEALTH AND HAPPINESS
హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్
సిఐఎన్ : ఎల్15209టిజి1992పిఎల్‌సి014332
నమోదిత కార్యాలయం : నెం.6-3-541/సి, పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082, తెలంగాణ. టెలిఫోన్ : +91-40-23391221/2, ఫ్యాక్స్ : +91-40-23318090, ఇ-మెయిల్:hfl@heritagefoods.in వెబ్‌సైట్:www.heritagefoods.in పై దర్శించండి
పోస్టల్ బ్యాలెట్ యొక్క ప్రకటన
(రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా)
[illegible]
హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ కొరకు
సం/-
ఉమాకాంత బారిక్
కంపెనీ సెక్రటరీ & కంప్లయెన్స్ ఆఫీసర్
ఎం. నెం.ఎఫ్‌సిఎస్-631
ప్రదేశం : హైదరాబాద్
తేది : మే 18, 2020



# కరోనా కట్టడిలో గ్రామీణులను ఆదర్శంగా తీసుకోవాలి

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** దేశంలో పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంత ప్రజలే కరోనా కట్టడి నియమాలను పాటిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. కరోనా కట్టడిలో గ్రామీణ ప్రజలను పట్టణవాసులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశంలోని 30 మున్సిపాలిటీలలోనే కరోనా కేసులు అధికంగా నమోదవుతున్నాయని అన్నారు. ప్రధానంగా పట్టణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కంటైన్మెంట్ ఏరియాలలో అందరూ టెస్టులు చేయించుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుతం నాలుగో దఫా లాక్‌డౌన్ కొనసాగుతోందని, ప్రజల సహకారంతోనే ఈనెల 31 వరకు లాక్‌డౌన్ ఉంటుందని, ఆ తర్వాతా లాక్‌డౌన్ కొనసాగింపా లేదా అనేది తేలుతుందన్నారు. హైదరాబాద్‌కు చెందిన మూడు సంస్థలు సహా పుణె, గుజరాత్ ప్రాంతాలకు చెందిన ఫార్మా సంస్థలు కరోనా ఔషధాన్ని కనుగొనే పరిశోధనలలో నిమగ్నమై ఉన్నాయని ఆయన చెప్పారు.

సోమవారం ఢిల్లీ నుంచి మంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్ మీడియాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రానున్న రోజుల్లో వలస కార్మికుల కోసం ప్రత్యేక పథకాలను తీసుకొస్తామన్నారు. వలస కార్మికులకు మొబైల్ రేషన్, వారి పిల్లలకు స్కాలర్ షిప్స్, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు చేసే ఆలోచనలో కేంద్రం ఉందన్నారు. వలస కార్మికులకు ఆయుష్మాన్ భారత్ పథకం వర్తింపు చేస్తామని కిషన్‌రెడ్డి చెప్పారు. వలస కార్మికులను సొంతవూర్లకు పంపించేందుకు అన్ని రకాలు ఏర్పాటు చేశామన్నారు. సింగరేణి సంస్థను ప్రైవేటు పరం చేయడం లేదని మంత్రి కిషన్ రెడ్డి వివరణ ఇచ్చారు. ఇతర రాష్ట్రాల బొగ్గు గనులను కూడా సింగరేణి సంస్థకు కేటాయిస్తామని ఆయన వెల్లడించారు. ఆర్థిక క్రమశిక్షణ ఉండేందుకే ఎఫ్ఆర్‌బీఎంపై ఆంక్షలు విధించామని, అన్ని రాష్ట్రాలు ఎఫ్ఆర్‌బీఎంని వాడుకోవడానికి లేదన్నారు.

# దళితులపై ఏపీ ప్రభుత్వం వివక్షత



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** ఆంధ్రప్రదేశ్‌లోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దళిత వర్గాల ప్రజల పట్ల వివక్షత, అణిచివేతను కొనసాగిస్తోందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. విశాఖ గ్యాస్ లీకేజీ వల్ల మృతి చెందిన ఒక్కొక్కరికి రూ. 1 కోటి, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 10 లక్షలు ప్రకటించారని, దీన్ని ఎమ్మార్పీఎస్ కూడా అభినందించిందని గుర్తుచేశారు. ప్రకాశం జిల్లా తిమ్మ సముద్రంలో ముగ్గురు మాదిగలు, మాచవరంలో 10 మంది మాలలు రెండు రోజుల వ్యవధిలో వేర్వేరు ఘటనలో జరిగిన ప్రమాదంలో మృతి చెందారని చెప్పారు. సీఎం జగన్ విశాఖ మాదిరిగా స్పందించక పోవడం దురదృష్టకరమన్నారు. విశాఖలోని దళిత వర్గానికి చెందిన ప్రభుత్వ డాక్టర్ సుధాకర్ విషయంలో ప్రభుత్వం, పోలీసులు అనుసరించిన తీరు సరికాదన్నారు.

---

Heritage

# హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్

సిఐఎన్ : ఎల్15209టిజి1992పిఎల్‌సి014332

నమోదిత కార్యాలయం : నెం.6-3-541/సి, పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082, తెలంగాణ. టెలిఫోన్ : +91-40-23391221/2, ఫ్యాక్స్ : +91-40-23318090, ఇ-మెయిల్:hfl@heritagefoods.in మమ్ములను:www.heritagefoods.inపై దర్శించండి

## పోస్టల్ బ్యాలెట్ యొక్క ప్రకటన

కంపెనీల (యాజమాన్య మరియు పరిపాలన) రూల్స్ 2014 యొక్క రూల్ 22తో చదువుకోనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 110 మరియు ఎంసిఏ సర్క్యులర్స్ (దిగువ వివరించబడిన విధముగా) నకు అనుగుణంగా

వారికి
సభ్యులకు,
కంపెనీల (యాజమాన్య మరియు పరిపాలన) రూల్స్ 2014 యొక్క రూల్ 22 తో చదువుకోనే కంపెనీల చట్టం 2013 ("ది కంపెనీల చట్టం") యొక్క సెక్షన్ 110 మరియు ఇతర వర్తించు నిబంధనలు ఏమైనా ఉంటే, సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 (సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్) యొక్క రెగ్యులేషన్ 44, సాధారణ సమావేశాలు (ఎస్ఎస్-2) (ఏదేని చట్టబద్ధ మార్పు (లు)) లేదా (సమయానుసారము అమలులో ఉన్నవాటి కొరకు ఆ తరువాత తిరిగి-చట్టము (లు) మరియు ఇతర వర్తించు చట్టాలు మరియు రెగ్యులేషన్స్ ఏమైనా ఉంటే వాటికనుగుణంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన సెక్రటేరియల్ స్టాండర్డ్స్ ప్రకారం రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ (ఇ-ఓటింగ్) ద్వారా పోస్టల్ బ్యాలెట్ ("పోస్టల్ ...

నమనిక:

1. పైన తెలిపిన జతపరచబడిన దానిలో ఉన్న వ్యాపారానికి సంబంధించి తీర్మానములకొరకు కారణాలు మరియు విషయ వాస్తవాలు సమయానుసారము సవరించిన విధంగా కంపెనీల (యాజమాన్య మరియు పరిపాలన) రూల్స్ 2014 తో చదువుకోనే కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 102 మరియు 110కి అనుగుణంగా వివరణాత్మక నివేదిక. పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క ప్రతి కంపెనీ వెబ్‌సైట్ www.heritagefoods.in, కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్ (ఆర్‌టిఏ) అనగా కేఫిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (కేఫిన్‌టెక్) ఇ-ఓటింగ్ వెబ్‌సైట్ https://evoting.karvy.com మరియు కంపెనీ యొక్క వాటాలు లిస్ట్ అవుతున్న స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల యొక్క వెబ్‌సైట్ల సంబంధిత సెక్షన్ వద్ద కూడా లభిస్తాయి.
2. కంపెనీ యొక్క ఆర్‌టిఏ లేదా వారి డిపాజిటరీ పార్టిసిపెంట్ (డిపి) తో వారి ఇ-మెయిల్ చిరునామాలను రిజిస్టరు చేసుకొనని సభ్యులు పోస్టల్ బ్యాలెట్ నోటీసులో తెలిపిన తీర్మానముల కొరకు ఇ-ఓటింగ్ కొరకు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ మరియు ఇ-మెయిల్ ఐడిల రిజిస్ట్రేషన్ కొరకు దిగువ పాయింట్ నెం.12 బి లో నిర్దేశించిన ప్రక్రియతో అనుగుణంగా ఆర్‌టిఏతో దానిని నమోదు చేసుకోవలసిందిగా అభ్యర్థించడమైనది.
3. ఇ-ఓటింగ్ కొరకు పోర్టల్ మంగళవారం మే 19, 2020 న ఉ.గం.9.00 భారతీయ ప్రామాణిక సమయము (ఐఎస్‌టి) నుండి బుధవారం జూన్ 17, 2020న సా.గం.5.00 (ఐఎస్‌టి) రెండు రోజులు కలిపి వారి ఓటింగ్ చేయుట కొరకు సభ్యులకు తెరిచి ఉంచబడుతుంది. సదరు తేదీ మరియు సమయము తరువాత కేఫిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ చే ఓటింగ్ కొరకు ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుందని దయచేసి గమనించవలెను. శుక్రవారం మే 15, 2020 కటాఫ్ తేదీ నాటికి భౌతిక లేదా ...

...

బి. వారి ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకొనని కంపెనీ యొక్క సభ్యుల విషయంలో :
కోవిడ్-19 చే ఉత్పన్నమైన భయానక పరిస్థితులు మరియు ఎంసిఏ సర్క్యులర్ల షరతుల ప్రకారం కంపెనీ ఎలక్ట్రానిక్ పద్ధతుల ద్వారా మాత్రమే పోస్టల్ బ్యాలెట్ నోటీసును పంపిస్తుంది మరియు పోస్టల్ బ్యాలెట్ ఫారాలు మరియు ప్రీ పెయిడ్ బిజినెస్ ఎన్వలప్‌తోపాటు పోస్టల్ బ్యాలెట్ యొక్క హార్డ్ కాపీ ఈ పోస్టల్ బ్యాలెట్ కొరకు సభ్యులకు పంపించబడదు. తదనుగుణంగా ఇ-ఓటింగ్ సిస్టం ద్వారా మాత్రమే సభ్యుల యొక్క సమ్మతి లేదా అసమ్మతి యొక్క సమాచారాన్ని తెలియజేయవలసి ఉంటుంది. అందువలన వారి ఇ-మెయిల్ చిరునామాలను ఇంకా నమోదు చేసుకొనని సభ్యులు దిగువ నియమిత ప్రక్రియను అనుసరించడం ద్వారా వారి ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకొనవలసినదిగా అభ్యర్థించడమైనది.
1. ఎంసిఏ సర్క్యులర్లకు అనుగుణంగా వారి ఇ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకొనని సభ్యులు మరియు ఇ-ఓటింగ్ నోటీసును స్వీకరించ వీలులేని కారణంగా దిగువనియబడిన రిజిస్ట్రేషన్ ప్రక్రియను అనుసరించడం ద్వారా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్, కేఫిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో వారి ఇ-మెయిల్‌ను తాత్కాలికంగా నమోదు చేసుకొనవలెను.

ఎలక్ట్రానిక్ ఫోలియోలు:
(ఎ) లింక్ https://karisma.kfintech.com/emailreg దర్శించండి.
(బి) కంపెనీ పేరు అనగా హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ సెలెక్ట్ చేయండి.
(సి) సభ్యుడు DPID-CLID / ఫోలియో నెం. మరియు పాన్ ఎంటర్ చేయవలెను.
(డి) సభ్యుడు ఇ-మెయిల్ ఐడి మరియు మొబైల్ నెం. ఎంటర్ చేయవలెను.
(ఇ) సిస్టం క్లయింట్ యొక్క ఐడి మరియు పాన్ యొక్క ధృవీకరణను చెక్ చేస్తుంది మరియు వ్యాలిడేట్ చేయుటకు మొబైల్ మరియు ఇ-మెయిల్ నకు వివిధ ఓటిపిలు పంపిస్తుంది.
(ఎఫ్) సభ్యుడు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయుటకు ఎస్ఎంఎస్ మరియు ఇ-మెయిల్ ద్వారా స్వీకరించిన ఓటిపి లను ఎంటర్ చేయవలెను (ఓటిపి లు 5 నిమిషాల వరకు మాత్రమే చెల్లుబాటవుతాయి).
(జి) పోస్టల్ బ్యాలెట్ నోటీసు అందజేయుట యొక్క పరిమిత నిమిత్తం కొరకు ఇ-మెయిల్ ఐడిని సిస్టం నిర్ధారిస్తుంది
(హెచ్) సభ్యునిచే ఇవ్వబడిన ఇ-మెయిల్‌నకు నోటీసు & ఇ-ఓటింగ్ కొరకు ప్రక్రియను సిస్టం పంపిస్తుంది.

ఫిజికల్ ఫోలియోలు:
(ఎ) లింక్ https://karisma.kfintech.com/emailreg దర్శించండి.
(బి) కంపెనీ పేరు అనగా హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ సెలెక్ట్ చేయండి.
(సి) సభ్యుడు ఫిజికల్ ఫోలియో నెం. మరియు పాన్ ఎంటర్ చేయవలెను.
(డి) ఒకవేళ రికార్డులలో పాన్ లభించని ఎడల సభ్యుడు ఒక సర్టిఫికెట్ నెం. ను ఎంటర్ చేయవలెను.

...

పైన తెలిపిన లావాదేవీలను కొన్ని ఏదేని ప్రత్యేక టర్మ్ కొరకు ఫిక్సిడ్ కానందున అటువంటి లావాదేవీలకు ఎక్స్‌ప్లిసిట్ మోనిటరీ విలువకు కంపెనీకి ఇది సాధ్యం కాదు. ఎంటిటీల యొక్క ప్రధాన వ్యాపార కార్యకలాపాల కొరకు మాత్రమే సమయానుసారము అంతర్గత వనరులు / యాక్రువల్స్ మరియు / లేదా ఏదేని ఇతర సరియైన వనరుల నుండి నిధులను వినియోగించుట ద్వారా అటువంటి రుణం, గ్యారంటీ లేదా సెక్యూరిటీ ప్రతిపాదనను ఇచ్చుటకు మరియు ప్రతిపాదనలను మధింపు చేయుటను డైరెక్టర్ల బోర్డు జాగ్రత్తగా జరుపుతుందని సభ్యులు గమనించవలెను.
అందువలన కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 185 క్రింద నేరుగా లేదా పరోక్షంగా ఆసక్తిగల డైరెక్టర్లు అయిన ఎంటిటీలచే తీసుకొనబడిన / తీసుకొనబడనున్న ఏదేని రుణంతో సంబంధించి రుణం (లు) ఇచ్చుటకు మరియు / లేదా గ్యారంటీ (లు) ఇచ్చుటకు మరియు / లేదా సెక్యూరిటీ (లు) ఇచ్చుటకు కంపెనీకి వీలు కల్పించుటకు వీలుగా ప్రత్యేక తీర్మానం ద్వారా సభ్యుల యొక్క ఆమోదము పొందవలసి ఉంటుంది.
ఏదేని ఎంటిటీల కొరకు కంపెనీ యొక్క బోర్డు / సభ్యులచే ప్రత్యేకంగా ఆమోదించబడిన ఏదేని మొత్తము ఏదేని సమయమున బకాయి మొత్తము రూ.50,00,00,000/- (యాభై కోట్ల రూపాయలు మాత్రమే) మించకుండా మొత్తం కొరకు సెక్షన్ 185 క్రిందకు వచ్చు ఎంటిటీలచే తీసుకొనబడిన / తీసుకొనబడనున్న ఏదేని రుణంతో సంబంధించి గ్యారంటీ (లు) ఇచ్చుటకు మరియు / లేదా సెక్యూరిటీ (లు) ఇచ్చుటకు మరియు / లేదా కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 185 (కంపెనీల (సవరణ) చట్టం 2017 చే సవరించబడిన విధముగా) నకు అనుగుణంగా ప్రత్యేక తీర్మానము ద్వారా సభ్యుల యొక్క అభిప్రాయాన్ని డైరెక్టర్ల బోర్డు పొందుతుంది.
పైన తెలిపిన దాని దృష్ట్యా ప్రత్యేక తీర్మానము ద్వారా కంపెనీ యొక్క సభ్యుల ఆమోదం కొరకు ఐటం నెం.2లో తెలిపిన విధముగా తీర్మానమును డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేస్తుంది.
సంబంధిత ఎంటిటీలలో వారి డైరెక్టర్‌షిప్ మరియు షేర్ హోల్డింగ్‌నకు ఐటం నెం.2 లో తెలిపిన ప్రత్యేక తీర్మానములో కంపెనీ యొక్క డైరెక్టర్లు లేదా ముఖ్యమైన మేనేజీరియల్ సిబ్బంది మరియు వారి బంధువులు ఎవరూ ఎటువంటి ఆసక్తి లేదా ఆర్థిక లేదా మరేవిధమైన ప్రయోజనాలను కలిగి లేరు.

డైరెక్టర్ల బోర్డు ఉత్తర్వు మేరకు
హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్
సం/-
ఉమాకాంత బారిక్
కంపెనీ సెక్రటరీ & కంప్లైయన్స్ ఆఫీసర్
ఎం. నెం.ఎఫ్‌సిఎస్-631

ప్రదేశం : హైదరాబాద్
తేదీ : మే 14, 2020